ChimataMusic.com

# సాపాటు ఎటూ లేదు పాటైనా పాడు బ్రదర్..

**చిత్రం: ఆకలి రాజ్యం (1981)**

**పాడినవారు: S P బాలు**

**గీత రచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: M S విశ్వనాధన్**

---

**పల్లవి:**

హే హే హే హే హే హే.. హే ఏ ఏహే..

రు రు రు రు రూరు రూరూ రురు..

సాపాటు ఎటూ లేదు పాటైనా పాడు బ్రదర్..

సాపాటు ఎటూ లేదు పాటైనా పాడు బ్రదర్..

రాజధాని నగరంలో వీధి వీధి నీదీ నాదే.. బ్రదర్..

స్వతంత్ర దేశంలో చావు కూడా పెళ్ళి లాంటిదే బ్రదర్!!

సాపాటు ఎటూ లేదు పాటైనా పాడు బ్రదర్..

రాజధాని నగరంలో వీధి వీధి నీదీ నాదే బ్రదర్..

స్వతంత్ర దేశంలో చావు కూడా పెళ్ళి లాంటిదే బ్రదర్!!

**చరణం 1:**

మన తల్లి అన్నపూర్ణ.. మన అన్న దాన కర్ణ.. మన భూమి వేద భూమిరా.. తమ్ముడూ..

మన కీర్తి మంచు కొండరా.. ఆ ఆ!!

మన తల్లి అన్నపూర్ణ.. మన అన్న దాన కర్ణ.. మన భూమి వేద భూమిరా.. తమ్ముడూ..

మన కీర్తి మంచు కొండరా.. ఆ ఓ ఓ!!

డిగ్రీలు తెచ్చుకుని, చిప్ప చేత పుచ్చుకుని

ఢిల్లీకి చేరినాము.. దేహీ దేహీ అంటున్నాము

దేశాన్ని పాలించే భావిపౌరులం బ్రదర్!!

సాపాటు ఎటూ లేదు పాటైనా పాడు బ్రదర్..

రాజధాని నగరంలో వీధి వీధి నీదీ నాదే.. బ్రదర్..

స్వతంత్ర దేశంలో చావు కూడా పెళ్ళి లాంటిదే బ్రదర్!!

**చరణం 2:**

బంగారు పంట మనది.. మిన్నేరు గంగ మనది

ఎలుగెత్తి చాటుతాామురా.. ఇంట్లో.. ఈగల్ని తోలుతాామురా!!

ఈ పుణ్య భూమిలో పుట్టడం మన తప్పా??

ఈ పుణ్య భూమిలో పుట్టడం మన తప్పా??

ఆవేశం ఆపుకోని అమ్మా నాన్నదే తప్పా.. ఆ ఆ..

ఆవేశం ఆపుకోని అమ్మా నాన్నదే తప్పా??

గంగలో మునకేసి కాషాయం కట్టెయ్ బ్రదర్!!

సాపాటు ఎటూ లేదు పాటైనా పాడు బ్రదర్..

రాజధాని నగరంలో వీధి వీధి నీదీ నాదే బ్రదర్..

స్వతంత్ర దేశంలో చావు కూడా పెళ్ళి లాంటిదే బ్రదర్!!

**చరణం 3:**

సంతాన మూలికలం.. సంసార బానిసలం.. సంతాన లక్ష్మి మనదిరా.. తమ్ముడూ..
సంపాదనొకటి బరువురా.. ఓ ఓ!!

చదవెయ్య సీటు లేదు.. చదివొస్తే పనీ లేదు..
అన్నమో రామచంద్రా అంటే పెట్టే దిక్కే లేదు..
దేవుడిదె భారమని తెంపు చేయరా బ్రదర్!!

సాపాటు ఎటూ లేదు పాటైనా పాడు బ్రదర్..
రాజధాని నగరంలో వీధి వీధి నీదీ నాదే బ్రదర్..
స్వతంత్ర దేశంలో చావు కూడా పెళ్ళి లాంటిదే బ్రదర్!!